VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# మధ్యాహ్న భోజన, స్కావెంజర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

-జూలై 31న కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయండి




ఆత్మకూరు జులై 15 వార్త సాక్ష్యం

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన, స్కావెంజర్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు పట్టణ అధ్యక్షులు సద్దాం, కార్యదర్శి రామ్ నాయక్ లు అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికు లపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని మంచి లక్ష్యాలతో ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నాయన్నారు. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు. ఈ పథకంలో పనిచేసే కార్మికులకు మాత్రం ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారితో వెట్టి చాకిరి చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలన్నారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు, పదివేల రూపాయలు వేతనం ఇవ్వాలన్నారు. ఈ పథకంలో పనిచేసే కార్మికులకు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు, ఉద్యోగ భద్రత, కార్మికులకు కల్పించాలని ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. సెలవులు, మేటర్నిటీ లీవ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన, స్కావెంజర్ కార్మికులు అహమ్మద్ బి, ప్రభావతి, మరియమ్మ, నాగమ్మ, సిఐటియు నాయకులు రైట్ భాష, రావుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బయటపడ్డ మరో బంగారు గని.. రామగిరి గోల్డ్ మైన్స్ పునరుద్ధరణకు సర్కార్ సన్నద్ధం



జులై 15 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. తాజాగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బంగారు నిక్షేపాల అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం చేసింది. ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రగా మారుతోంది. మరో బంగారు గని వెలుగులోకి వచ్చింది. రాయలసీమ ప్రాంతాన్ని దేశంలోనే అతిపెద్ద స్వర్ణ హబ్‌గా మార్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కర్నూలు జిల్లా జొన్నగిరిలో భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ బంగారు గనిలో ఉత్పత్తి ప్రారంభమైంది. తాజాగా చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో బంగారు నిక్షేపాల అన్వేషణ, వేలం ప్రక్రియ వేగవంతం చేసిందిఈ క్రమంలోనే శ్రీ సత్యసాయి జిల్లాలోని చారిత్రాత్మక రామగిరి గోల్డ్ మైన్స్ (బంగారు గనులు) పునఃప్రారంభానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి బుధవారం రామగిరి గోల్డ్ మైన్స్ పరిధిలోని ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కర్నూలు జిల్లా స్వర్ణగిరి తరహాలోనే రామగిరి గోల్డ్ మైన్స్‌ను కూడా అత్యాధునిక సాంకేతికతతో త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని మంత్రి ఈ సందర్భంగా కీలక ప్రకటన చేశారు. గనుల పరిశీలన అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన ఖనిజ సంపద ఉందని, వాటిని సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి ఆదాయం తేవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. "కర్నూలు జిల్లా జొన్నగిరి మైనింగ్‌లో ఒక టన్ను మట్టిని ప్రాసెస్ చేస్తే ఒక గ్రాము బంగారం వస్తోంది. కానీ శాస్త్రవేత్తల అంచనా ప్రకారం రామగిరి గోల్డ్ మైన్స్‌లో టన్ను మట్టికి ఏకంగా 4 గ్రాముల బంగారం లభించే అవకాశం ఉంది. 416 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ గనులపై ఇప్పటికే సర్వేలు పూర్తయ్యాయి. త్వరలోనే అంతర్జాతీయ ప్రమాణాలతో టెండర్లు పిలిచి మైనింగ్ పనులు ప్రారంభిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. చిత్తూరు జిల్లా చిగురుగుంటతో పాటు రాష్ట్రంలో మరో మూడు ప్రాంతాల్లో బంగారు నిక్షేపాలను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.

# వ్యవసాయానికి పగలే 9 గంటలవిద్యుత్ సరఫరా చేయాలి





-ఏపీ రైతు సంఘం డిమాండ్.

ఆత్మకూరు, జులై 15 వార్త సాక్ష్యం

కొత్తపల్లె, పాములపాడు మండలాలలో వ్యవసాయానికి పగలే 9 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వాలని బుధవారం ఆత్మకూరు విద్యుత్ శాఖ ఏ డి ఆఫీస్ ముందుజరిగిన ధర్నా న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ . రాజశేఖర్, జిల్లా సహాయ కార్యదర్శిటి. వెంకటేశ్వం రావు మాట్లాడుతూ మే నెలలో కురిసిన వర్షాల వల్ల ముందస్తు వ్యవసాయం చేసి మొక్కజొన్న ,పత్తి,వరి, మిర్చి కూరగాయలు తదితర పంటలు వేశారనీ జూన్, జూలై నెలలో వర్షాలు ఎల్లీనో ప్రభావం వల్ల వర్షాలు కురవకపోవడంతో. తీవ్రమైన ఎండలకు పంటలు ఎండిపోతున్నాయి గత రెండు సంవత్సరాలు పంటలు సరిగా రాక వచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లేక ప్రభుత్వం కొనుగోలు చేయనందు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు .ఈ సంవత్సరం ఖరీఫ్లో పాత అప్పులకు తోడు కొత్తగా అప్పులు చేసి ఎంతో ఆశతో ఎదురుచూసిన రైతులకు నిరాశే ఎదురవుతు ఒదన్నారు. బావులు, బోర్లలో ఉన్న నీటితో పంటలు కాపాడుకుందాం అంటే కరెంటు సక్రమంగా ఉండకపోవడం వల్ల ఉన్న నీటిని పంటలకు అందించలేకపోతున్నారని అందువల్ల విద్యుత్ శాఖ అధికారులు నాణ్యమైన కరెంటును పగలే 9 గంటలు కరెంటు అందివ్వాలని, గృహ అవసరాలతో సంబంధం లేకుండా వ్యవసాయానికి ప్రత్యేక లైన్ల ద్వారాకరెంటు అందించాలని ఎలక్ట్రికల్ ఏ డి గారిని డిమాండ్ చేస్తూ మెమోరాండం ఇవ్వడం జరిగింది. . విద్యుత్ శాఖ ఏడీ మాట్లాడుతూ పగలే 9 గంటల కరెంటును సప్లై చేస్తామని లైన్లో ఉన్నటువంటి ఇబ్బందులను తొలగించి రైతులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శియం. వీరన్న పండ్ల తోటల రైతు సంఘం అధ్యక్షుడు ఏం. మహబూబ్ బాషా, బాల యేసు, అంబయ్య జమాల్ ఖాన్, రాజమ్మద్ రబ్బాని, బి.హిదాయతుల్లా, ఏసన్న, రంగస్వామి, దేవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

-స్వచ్ఛభారత్ కార్మికులకు పదివేల రూపాయల జీతం ఇవ్వాలి
-కార్మికులకుటెండర్ విధానం రద్దు చేయాలి
-ఈనెల 30వ తేదీ చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి.
-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వి. యేసురత్నం

నంద్యాల జులై 15 వార్త సాక్ష్యం

గ్రామపంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికుల జిల్లా సమావేశం స్థానిక నరసింహయ్య భవనంలో యూనియన్ నాయకులు త్యాగరాజు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి రామాంజనేయులు హాజరయ్యారు బుధవారం ఏర్పాటు చేసిన సిఐటియు సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్ ఎం ఆర్ మరియు గ్రీన్ అంబాసిడర్లకు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా జీతాలు చెల్లించాలని టెండర్ విధానం రద్దు చేయాలని అన్ని గ్రామ పంచాయతీలలో కార్మికులకు పిఎఫ్ వెంటనే అమలువారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గ్రామపంచాయతీలను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఊరువాడ చాటింపు చేస్తున్నారు పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టి 25 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పంచాయతీ కార్మికుల సమస్యల పైన స్పందన లేదు . జిల్లాలో పంచాయతీ కార్మికులకు స్వచ్ఛభారత్ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు బకాయిలు ఉన్నవి . బకాయిలు జీతాలు ఇచ్చి కార్మికుల ఆకలి బాధలు తీర్చింది లేదు సుప్రీంకోర్టు హైకోర్టులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు చెప్పిన రాష్ట్ర పాలకులకు ఏమాత్రం పట్టడం లేదు గ్రామపంచాయతీ కార్మికుల పోరాట ఫలితంగా 1999లో ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 551 లో పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని గుర్తింపు కార్డులు ఈపీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని తీర్పు ఇచ్చిన ఎ క్కడ అమలుకు నోచుకోవడం లేదు. కార్మికులకు ఉపయోగపడే పథకాలన్నీ గత27 సంవత్సరాలుగా ప్రభుత్వాలు గాలికి వదిలేసాయి కానీ కార్మికుల మెడకు ఉచ్చుబిగించే టెండర్ల విధానం మాత్రం బలవంతంగా అమలు చేస్తున్నారు ఎన్ఎంఆర్లకు జీవో నెంబర్ 142 ప్రకారం ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి కానీ



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు చెల్లించడం లేదు డిఏ వర్తింప చేయడం లేదు . గ్రీస్ గ్రీన్ అంబాసిడర్లకు పదివేల రూపాయలు అమలు చేయాలని సర్క్యులర్ వచ్చిన నేటికి జిల్లాలో పాలకులు ఉన్నతాధికారులు అమలు చేయడం లేదు జీతాలు ప్రతినెల చెల్లించడం లేదు స్వచ్ఛభారత్ కార్మికులకు 4 నుండి 18 నెలల వేతనాలు బకాయిలు ఉన్నాయి అడిగితే బకాయి వేతనాలు అడిగితే అధికారుల బెదిరింపులు చిత్కారాలు కొన్నిచోట్ల అక్రమ తొలగింపులకు పాల్పడుతున్నారు మున్సిపల్ కార్మికులతో పాటు సమానంగా గ్రామపంచాయతీ కార్మికులు కూడా పనిచేస్తున్నారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల జీతాలు నెలకు 21 వేల రూపాయలు ఉన్నవి వాటి ప్రకారమే గ్రామపంచాయతీ కార్మికులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు గత 27 ఏళ్లుగా బలవంతంగా అమలు చేస్తున్న టెండర్ల విషయంలో 2015లో మరియు 2023లో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు ముందు నుండి పనిచేస్తున్న కార్మికులకు టెండర్లు అవసరం లేదని వారిని విధుల్లో కొనసాగించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కమిషనర్లు అన్ని జిల్లా కలెక్టర్లకు మరియు జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ ఎక్కడ కూడా హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయడం లేదు కోర్టు తీర్పులకే దిక్కు లేకుండా పోయింది. వెంటనే టెండర్ విధానాన్ని రద్దు చేయాలి కాబట్టి పంచాయతీ స్వచ్ఛభారత్ కార్మికులు తమ సమస్యల కోసం జూలై 30వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనలో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు కోరారు మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీ కార్మికులకు ఎన్ఎంఆర్ గ్రీన్ అంబాసిడర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలి టెండర్లకు సంబంధించి హైకోర్టు తీర్పును అమలు చేయాలి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఈపీఎఫ్ ఈఎస్ఐ గ్రాచుటీ పెన్షన్ సెలవులు అమలు చేయాలి దహన సంస్కారాలకు 20000 రూపాయలు చెల్లించాలి సాధారణ మృతిక 5 లక్షల రూపాయలు ప్రమాద మృతులకు 10 లక్షలు ఇవ్వాలి . కుటుంబ సభ్యులకు ఉద్యోగము పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలి ప్రభుత్వాలు మారుతున్నారు పాలకులు మారుతున్నారు గ్రామపంచాయతీ కార్మికుల జీవితాల్లో ఎటువంటి మార్పు లేదు ఇప్పటికైనా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులకు గ్రీన్ అంబాసిడర్లకు కనీస వేతనాలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మద్దిలేటి సునీతమ్మ రామ్మోహన్ రాములమ్మ చిన్న వెంకటేశ్వర్లు అంకన్న రాముడు నాగరాజు చిన్న స్వాములు సంపత్ పెద్ద శ్రీరాములు కృష్ణ సుభద్రమ్మ నరసింహుడు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లా లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్య పెంచాలి

కర్నూలు జులై 15 వార్త సాక్ష్యం

కర్నూలు, నంద్యాల, ఉమ్మడి జిల్లాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తక్షణమే విద్యాశాఖ అధికారులు సీట్ల సంఖ్యను పెంచాలని ఆర్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు వేటూరి రంగస్వామి, పి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు అయ్యన్న,ఎంవీస్ జిల్లా కార్యదర్శి స్వామి దాసు నాగేంద్ర విద్యార్థి సంఘల నాయకులు కలిసి కర్నూల్ నంద్యాల ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గీత కి వినతి పత్రం బుధవారం కర్నూలు పట్టణం లోని డిసిఓ కార్యాలయంలో సమర్పించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే, అందుబాటులో ఉన్న సీట్ల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల అర్హత సాధించిన అనేక మంది విద్యార్థులు ప్రవేశాలు పొందలేక నిరాశ చెందుతున్నారు. పేద, మధ్యతరగతి సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు



ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. అందువల్ల విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయా గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్యను పెంచి, అర్హులైన ప్రతి విద్యార్థికి ప్రవేశం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు వెంటనే ఈ వినతిని సానుకూలంగా పరిశీలించి, నంద్యాల జిల్లా పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో సీట్ల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు కార్యక్రమంలో కిట్టు తదితరులు పాల్గొన్నారు

